Series ψYZXW

Set-4

प्रश्न-पत्र कोड
Q.P. Code **11**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు

# TELUGU

సమయం : *3* గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్నా పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో రాయాలి.
- **16** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని. కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఆ సమయంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

**General Instructions :**

1. This Question paper contains **4** sections. **A, B, C** and **D**. All Questions are compulsory and to be written in answer sheet only. (Must write answers to the questions of all sections).
2. Section **A** has **1** Question with internal choice. Attempt any **one (1)** Question. **(10 marks)**
3. Section **B** has **2** Questions with internal choice. Attempt **all (2)** Questions. **(10 marks)**
4. Section **C** has **7** Questions with internal choice. Attempt all **7** Questions. **(24 marks)**
5. Section **D** has **6** Questions with internal choice. Attempt all **6** Questions. **(36 marks)**
6. Read the instruction given in the main question before writing the answer.

సూచనలు :

1. ఈ ప్రశ్నా పత్రం **ఎ, బి, సి** మరియు **డి** అనే **4** విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. **'ఎ'** విభాగం అంతర్గత ఎంపికతో ఒక ప్రశ్నను కలిగి ఉంటుంది. దానికి సమాధానాం రాయాలి. **(10 marks)**
3. **'బి'** విభాగం అంతర్గత ఎంపికతో రెండు ప్రశ్నలను కలిగి ఉంటుంది. రెండూ ప్రశ్నలకూ సమాధానం రాయాలి. **(4 marks)**
4. **'సి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఏడు** ప్రశ్నలు ఉంటాయి. **ఏడు** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. **(8 marks)**
5. **'డి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఆరు** ప్రశ్నలు ఉంటాయి. **ఆరు** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. **(18 marks)**
6. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా చదవండి.

## భాగం – 'ఏ' (Section – A)

1. కింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **5 × 2 = 10**

విమర్శ ఒక సాహిత్య ప్రక్రియ. ఈ ప్రక్రియ ఇతర ప్రక్రియల్లాంటిది కాదు. దీనికి ఒక ప్రత్యేకత ఉంది. ఇతర ప్రక్రియల్లాగా ఇది సృజనాత్మక ప్రక్రియ కాదు. సాహిత్యంలో సృజనాత్మక ప్రక్రియల్ని ఆధారంగా చేసుకొని వచ్చిన ప్రముఖ ప్రక్రియ విమర్శ. సృజనాత్మక సాహిత్య ప్రక్రియలు పద్యాదిరూపాల్లో ఉండగా విమర్శ ప్రక్రియ మాత్రం వచనంలో ఉంటుంది. ఈ ప్రక్రియ విశిష్టత ఇది. "విమర్శ" అనే పదంలో "వి" అనే ఉపసర్గ, "మృశ్" అనే ధాతువు ఉన్నాయి. సంస్కృత భాషలో "వి" పూర్వకమైన "మృశ్" అనే ధాతువు నుంచి విమర్శ అనే పదం వచ్చింది. ఈ ధాతువుకి పరిశీలించడం, పరీక్షించడం, పరామర్శించడం, ఆలోచించడం, చర్చించడం మొదలైన అర్థాలున్నాయి. 'విమర్శ' ను ఆంగ్లంలో "క్రిటిసిజం" అని అంటారు. ఇది గ్రీకు భాషలోని "క్రిటైన్" అనే పదం నుంచి ఏర్పడింది.

తెలుగులో క్రీ.శ. 16వ శతాబ్దం నుంచి వ్యాఖ్యాన రచన ప్రారంభమైంది. ముద్దరాజు పెదరామన "రాఘవ పాండవీయం" కావ్యానికి రాసిన 'ఆదర్శ వ్యాఖ్యానం' చాలా ప్రాచీనమైంది. ఈ వ్యాఖ్యానం క్రీ.శ. 1575 నాటిది. తర్వాత చిత్రకవి అనంతయ్య 'హరిశ్చంద్రనలోపాఖ్యానం', చిత్రకవి వెంకట రమణ "ఆముక్త మాల్యద" వ్యాఖ్యానాలు వచ్చాయి. వేములవాడ సోమనాథుడు 'వసుచరిత్ర' కు 'విద్వజ్జన రంజని' వ్యాఖ్యానాన్ని రాశాడు. "వసుచరిత్ర" కు వచ్చిన వ్యాఖ్యానాల్లో ఈ వ్యాఖ్యానం మొట్టమొదటిది. నాదెండ్ల గోపకవి 'ప్రబోధచంద్రోదయము' నకు మంచి వ్యాఖ్యానాన్ని రాశాడు. ఆధునిక తెలుగు వ్యాఖ్యానాల్లో "ఆముక్త మాల్యద" కు వేదం వెంకటరాయశాస్త్రి రాసిన వ్యాఖ్యానం, "విజయ విలాసం" కు తాపీధర్మారావు రాసిన "హృదయోల్లాస" వ్యాఖ్యానాలు చెప్పుకోదగ్గవి. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు రాసిన "శృంగార శ్రీనాథము", బండారు తమ్మయ్య రాసిన 'పాల్కురికి సోమన', 'వేమన', చిలుకూరి వీరభద్రరావు రాసిన "శ్రీనాథుడు", 'తిక్కన సోమయాజి', దీపాల పిచ్చయ్య శాస్త్రి రాసిన 'సారంగధర చరిత్ర', చిలుకూరి సత్యనారాయణ గారి 'భవభూతి', జంధ్యాల పాపయ్య శాస్త్రి రాసిన 'పోతన', దివాకర్ల

వెంకటావధాని రాసిన 'సీతారామంజానేయ సంవాదము' తెలుగు సాహిత్యంలో ప్రముఖమైన విమర్శనా గ్రంథాలుగా పేర్కొనవచ్చు. ప్రారంభంలో తెలుగులో "విమర్శ" కేవలం చర్చకు మాత్రమే పరిమితమై ఉండేది. కొక్కొండ వేంకటరత్నం రాసిన "విగ్రహతంత్రం" పై కందుకూరి వీరేశలింగం రాసిన "విగ్రహతంత్ర విమర్శ" ఇలాంటిదే. తెలుగులో ఒక రకంగా ఆధునిక విమర్శనా పద్ధతుల్ని ప్రవేశపెట్టింది కందుకూరి వీరేశలింగం గారే అనిచెప్పవచ్చు. నూటికి నూరుపాళ్ళు ఆంగ్ల ప్రభావంతో, శాస్త్రీయ దృక్పథంతో తెలుగు విమర్శను తీర్చిదిద్దిన ఘనత కట్టమంచి రామలింగారెడ్డి గారికి దక్కుతుంది. ఆయన "కవిత్వతత్త్వ విచారం" అనే విమర్శనా గ్రంథాన్ని సమర్థవంతంగా రాశారు. తెలుగులో ఆంగ్లప్రభావంతో వచ్చిన మొట్టమొదటి విమర్శనా గ్రంథం ఇది. ఈ విమర్శనా గ్రంథాన్ని ప్రామాణికంగా తీసుకొని చాలా విమర్శనాగ్రంథాలు తర్వాత వచ్చాయి.

**ప్రశ్నలు :**

(i) 'ప్రబోధచంద్రోదయము' నకు వ్యాఖ్యాన్ని రాసిందెవరు ?

(a) తాపీ ధర్మారావు　　(b) నాదెండ్ల గోపకవి

(c) చిలుకూరి వీరభద్రరావు　　(d) వేటూరి ప్రభాకరశాస్త్రి

(ii) విమర్శ ప్రక్రియ ఏ రూపంలో ఉంటుంది ?

(a) పద్యం　　(b) శ్లోకం

(c) వచనం　　(d) కవిత

(iii) తెలుగులో ఆధునిక విమర్శనా పద్ధతుల్ని ప్రవేశపెట్టిందెవరు ?

(a) కొక్కొండ వేంకటరత్నం　　(b) ముద్దరాజు పెదరామన

(c) వేదం వెంకటరాయశాస్త్రి　　(d) కందుకూరి వీరేశలింగం

(iv) ఆంగ్ల భాషా ప్రభావంతో తెలుగులో వచ్చిన మొదటి విమర్శనాగ్రంథం ఏది ?

(a) హృదయోల్లాస　　(b) సారంగధర చరిత్ర

(c) కవిత్వతత్త్వ విచారం　　(d) ఆదర్శ వ్యాఖ్యానం

(v) క్రిటిసిజం అనే పదం ఏ భాషాపదం నుండి ఏర్పడింది ?

(a) గ్రీకు (b) హిబ్రూ (c) ఇటాలియన్ (d) సంస్కృతం

**లేదా (OR)**

"పురాణాల అధ్యయనంవల్ల భారతాత్మ తలస్పర్శిగా అవగతమవుతుంది. వాటిని తెలుసుకోకపోతే భారతదేశ భాషల్లోని ఎన్నో పదబంధాలను తెలుసుకోలేము. పురాణాలలోని కథలన్నీ దాదాపు ప్రతీకాత్మకములే. అవి రమ్యంగా అద్భుతంగా ప్రాక్తన మానవుని సుఖదుఃఖాలను, పతనోత్థానలను తెలుపుతుంటాయి" అన్నారు ఇరివెంటి కృష్ణమూర్తి. భారతదేశమున సంస్కృత భాషలో వెలసిన సాహిత్య ప్రక్రియలన్నింటిలో ప్రజల కత్యంత సన్నిహితమైన ప్రక్రియ పురాణము. పురాణం అంటే ప్రాచీనమైనది అని అర్థం. పురాణాలు వేదాలలాగా ప్రాచీనమైనవని భావిస్తారు. ప్రాచీన గాథల్ని వర్ణించేది పురాణం అన్నారు. సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరములు, వంశాను చరితము అనే అయిదు లక్షణాలు గలది పురాణం. ఈ బ్రహ్మాండం పుట్టుపూర్వోత్తరాలను తెలిపేది సర్గ. కల్పాంతంలో జరిగే పునస్సృష్టి ప్రతిసర్గ. దేవతల, రాక్షసుల, బ్రహ్మర్షి వంశకర్తల గురించి వర్ణించబడేది వంశము. పద్నాలుగు మంది మనువుల పుట్టుక, వారి పరిపాలనా విశేషాలు వర్ణించేది మన్వతరం. వంశాను చరితంలో సూర్యచంద్ర వంశాలలో జన్మించిన వీరుల, రాజుల చరిత్ర వర్ణించబడుతుంది. పురాణాలలో అనంతర కాలంలోని వస్తు విశేషాలు వచ్చి చేరడం గమనించవచ్చు. మొత్తం మీద వేదాల ప్రకారం ఈ సృష్టిక్రమాన్ని, దేవ దానవుల ఉత్పత్తిని, మానవుల చరిత్రను, ఒకనాటి వ్యవస్థను, వేదధర్మాలను వివరించేవి పురాణాలు అనవచ్చు. పురాణాలు ప్రధానంగా పద్దెనిమిది. వీటిని అష్టాదశ మహా పురాణాలంటారు. అష్టాదశ ఉప పురాణాలు కూడా ఉన్నాయని చెప్తారు. మహా పురాణాలు అన్నీ కూడా వ్యాసమహర్షి రచించాడని మనవారి విశ్వాసం. వేదాలను అపౌరుషేయాలని, పురాణాలను అర్షప్రోక్తాలని చెప్పారు. పురాణాలలోని కథలు, ఉపాఖ్యానాలు, చరిత్రలు, స్తోత్రాలు, మంత్ర తంత్రాలు ఆస్తిక తత్త్వాన్ని పోషించటానికి చెప్పబడ్డాయి. అంటే భారతదేశంలో ఒకనాటి మత,

ధార్మిక ఆచార వ్యవహారాలను, విశ్వాసాలను పురాణాలు వివరిస్తాయి. కొందరు సర్వసాహిత్య ప్రక్రియలకి పురాణాలే మూలమనీ, సర్వ ధర్మాంశాలూ పురాణాలు బోధిస్తాయని విశ్వసిస్తారు. పూర్వకాలం నుంచీ పురాణాలను ప్రామాణికంగా భావించి కంఠస్థం చేసేవారు. పర్వదినాలలో పురాణ ప్రవచనాలు జరిగేవి. ఇప్పటికీ దేవాలయాల్లో పురాణ పఠనాలు జరుగుతూనే వున్నాయి. పురాణ ప్రవచనం, పురాణ శ్రవణం భారతీయ సంస్కృతికి నిదర్శనమైంది. పాశ్చాత్యులలోనూ మన పురాణాలలోని కథల వంటి కథలున్నాయి. పాశ్చాత్యులు ఈ పురాణ వాఙ్మయాన్ని "మైథాలజీ" అంటారు. అపూర్వ కల్పనా కథలు గల పురాణాలు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అద్భుతాలను చూపిస్తాయి. అందుకనే పురాణాలు దేశభాషలన్నిటిలోకి అనువదించబడ్డాయి. తెలుగు సాహిత్యంలో పాల్కురికి సోమన రాసిన "బసవ పురాణం" మొట్టమొదటి పురాణం. ఈ ప్రథమ వీర శైవపురాణంలో వీరశైవ మతాచార్యుడైన బసవేశ్వరుని అవతార పురుషునిగా నిరూపించే కథలు, విశేషాలు, మహిమలు వర్ణించబడ్డాయి. తెలుగులో వెలువడిన పురాణాలు మహాపురాణ సంప్రదాయానికి చెందినవి. పురాణ పద్ధతి మహాభారత, భాగవతానువాదాలలోనే కాకుండా శ్రీనాథుని కావ్యాలలోనూ దర్శనమిస్తుంది. శ్రీనాథుడు పురాణాలనుంచి కథలన్నీ గ్రహించాడు. తిక్కన శిష్యుడైన మారన రాసిన "మార్కండేయ పురాణం" తెలుగులో అనువదింపబడిన ప్రథమ మహాపురాణం, కాకతి రెండవ ప్రతాపరుద్రుని కొలువులో వున్న గన్న సేనానికి మారన దీనిని అంకితం ఇచ్చాడు. పోతన ఆంధ్ర మహాభాగవతాన్ని హృదయానందంకరంగా అందించాడు. అష్టాదశ మహాపురాణాలలో స్కాంద, వాయు, అగ్ని, భవిష్య, బ్రహ్మ, వైవర్త పురాణాలు తప్ప మిగిలిన పదమూడు పురాణాలు పూర్తిగా అనువదింపబడినట్టు తెలుస్తోంది. నంది మల్లయ్య, ఘంట సింగన్న అనే జంట కవులు "వరహాపురాణం" రచించారు. త్రిపురనేని రామస్వామి పురాణాలను హేతువాద దృష్టితో వ్యాఖ్యానించి, అవి పిట్టకథలనే భావంతో 'సూత పురాణం' రాశారు. ఆంధ్రుల చరిత్రలో ఉదాత్తమైన, ఉజ్జ్వలమైన సన్నివేశాలను గ్రహించి మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి రచించిన 'ఆంధ్ర పురాణం' ప్రసిద్ధి చెందింది.

ప్రశ్నలు :

(i) అపౌరుషేయాలని వేటినంటారు ?

(a) వేదాలను (b) పురాణాలను

(c) ఇతిహాసాలను (d) ప్రబంధాలను

(ii) తెలుగు సాహిత్యంలో వెలువడిన మొట్టమొదటి పురాణమేది ?

(a) మార్కండేయ పురాణం (b) బసవ పురాణం

(c) బ్రహ్మపురాణం (d) వాయుపురాణం

(iii) ఈ బ్రహ్మాండం పుట్టుపూర్వోత్తరాలను తెలిపేది ఏది ?

(a) మన్వంతరం (b) స్వర్గ

(c) ప్రతిసర్గ (d) వంశము

(iv) త్రిపురనేని రామస్వామి రచించిన పురాణమేది ?

(a) అగ్ని పురాణం (b) గరుడ పురాణం

(c) వరాహ పురాణం (d) సూతపురాణం

(v) తెలుగులో అనువదించబడిన మొదటి మహాపురాణమేది ?

(a) బసవపురాణం (b) భవిష్యపురాణం

(c) మార్కండేయ పురాణం (d) భాగవత పురాణం

## భాగం – 'బి' (Section – B) 1 × 4 = 4

2. రాజమండ్రి దానవాయిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రణవి, తమ పాఠశాలలో జరిగిన ధరిత్రీ దినోత్సవం (ఎర్త్ డే) గురించి వివరిస్తూ, గుంటూరు బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మాధవి కి రాస్తున్నట్లుగా లేఖ రాయండి.

**లేదా (OR)**

మద్యపాన నిషేధం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రచురణార్థం పత్రికాసంపాదకునికి లేఖ రాయండి.

3. కింది వానిలో ఏదైనా **ఒక అంశాన్ని** వివరిస్తూ **రెండువందల** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 6 = 6**

(i) జాతీయ సమైక్యత

(ii) కంప్యూటర్ విద్య – ఆవశ్యకత

(iii) దేశభాషలందు తెలుగులెస్స

(iv) విద్యార్థులు – సంఘసేవ

(v) నిరుద్యోగ సమస్య

## భాగం – 'సి' (Section – C) **4 × 1 = 4**

4. సంధులకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.

(i) "కర్మధారయములందు తత్సమములకు ఆలు శబ్దము పరమగునపుడు అత్వమునకుత్వంబును రుగాగమమును అగును" సూత్రానికి ఉదాహరణను గుర్తించండి.

(a) విద్యావంతురాలు (b) బీదరాలు

(c) భయంపడు (d) చెల్లాచెదురు

(ii) "త్రికములు" అనగా

(a) పేద, బీద, బాలెంత (b) పడు, పట్టు, పాడు

(c) ఆ, ఈ, ఏ (d) గ స డ ద వ

(iii) సంధి అనగా

(a) పూర్వపరస్వరములకు పూర్వస్వరం రావడం

(b) పూర్వపరస్వరములకు పరస్వరం రావడం

(c) పూర్వపరస్వరములకు అన్యస్వరం రావడం

(d) పూర్వపరస్వరములకు పూర్వపదం రావడం

(iv) "కర్మధారయంబులందుత్తున కచ్చు పరంబగునప్పుడు టుగాగమంబగు" సూత్రానికి ఉదాహరణను గుర్తించండి.

(a) చిట్టెలుక (b) నిగ్గుటద్దము

(c) వాడుగొట్టె (d) చిగురుటాకు

(v) "తెనుగుల మీది సాంస్కృతిక పరుషములకు 'గ స డ ద వ' లు రావు" – దీనికి ఉదాహరణను గుర్తించండి.

(a) రారుగదా (b) వాడుగొట్టె

(c) వాడుకంసారి (d) ఇట్లుదపంబు

5. ఛందస్సుకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

"స్నానంబుల్ నదులందు( జేయుట గజ స్నానంబు చందంబగున్"

(i) పై పద్యపాదంలో ఉన్న గణాలు

(a) భ ర న భ భ ర వ (b) న జ భ జ జ జ ర

(c) మ స జ స త త గ (d) స భ ర న మ య వ

(ii) పై పద్యపాదం ఏ వృత్తపదానికి చెందినది ?

(a) చంపకమాల (b) ఉత్పలమాల

(c) మత్తేభం (d) శార్దూలం

(iii) పై పద్యపాదంలో ఎన్నో అక్షరానికి యతిమైత్రి చెల్లుతుంది.

(a) 11 (b) 10

(c) 13 (d) 14

(iv) పై పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి ?

(a) 19 (b) 20

(c) 21 (d) 22

(v) న జ భ జ జ జ ర – అనే గణాలు ఏ వృత్త పద్యంలో వరుసగా వస్తాయి ?

(a) మత్తేభం (b) ఉత్పలమాల

(c) చంపకమాల (d) శార్దూలం

6. సమాసాలకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) ఉభయపదార్థ ప్రధానమైనది ఏ సమాసం ?

(a) బహువ్రీహి సమాసం (b) ద్విగు సమాసం

(c) ద్వంద్వ సమాసం (d) రూపక సమాసం

(ii) కింది వానిలో ద్విగు సమాసానికి ఉదాహరణ ఏది ?

(a) దశకంఠుడు (b) సప్తాహాలు

(c) ధనలక్ష్మి (d) కూరగాయలు

(iii) అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం అనగా

(a) రూపక సమాసం (b) బహువ్రీహి సమాసం

(c) ద్వంద్వ సమాసం (d) ద్విగు సమాసం

(iv) అన్య పదార్థ ప్రధానమైన సమాసమేది ?

(a) ద్విగు సమాసం (b) బహువ్రీహి సమాసం

(c) ద్వంద్వ సమాసం (d) రూపక సమాసం

(v) అన్యచిత్త – ఏ సమాసమో గుర్తించండి.

(a) రూపక సమాసం (b) బహువ్రీహి సమాసం

(c) ద్వంద్వ సమాసం (d) ద్విగు సమాసం

7. అలంకారాలకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) తెలుగు దాతల దానజలవేణిలో గిరులెత్తెప్పలై పర్వులెట్టిన దినంబు కలదు – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(a) ఉపమాలంకారం (b) అతిశయోక్తి అలంకారం

(c) ఉత్ప్రేక్షాలంకారం (d) క్రమాలంకారం

(ii) ఉపమాలంకార లక్షణం ఏది ?

(a) విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతో పోల్చడం

(b) ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చడం

(c) గోరంతను కొండంతలు చేయడం

(d) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో పోల్చడం

(iii) రామలక్ష్మణులు సీతా ఊర్మిళలను పెండ్లాడిరి – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(a) యథాసంఖ్యాలంకారం (b) ఉపమాలంకారం

(c) అర్థాంతరన్యాసాలంకారం (d) అతిశయోక్తి అలంకారం

(iv) మేఘన పదవతరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించింది. కష్టపడితే సాధ్యము కానిది లేదు కదా ! – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(a) ఉపమాలంకారం (b) అతిశయాక్తి అలంకారం

(c) అర్థాంతరన్యాసాలంకారం (d) ఉత్ప్రేక్షాలంకారం

(v) ఉపమావాచకం అనగా

(a) పోల్చబడే వస్తువు

(b) ఉపమేయ ఉపమానాలలో ఉన్న సారూప్యత

(c) ఉపమేయ ఉపమానాలకు అభేదం చెప్పే పదం

(d) ఉపమేయ ఉపమానాలకు పోలిక తెలిపే పదం

8. కింది వానిలో **నాలుగు** జాతీయాలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) భగీరథ ప్రయత్నం

(a) ప్రారంభం (b) తీవ్రమైన ప్రయత్నం

(c) సులువైనది (d) ప్రమాదకరం

(ii) చెవికోసుకొను

(a) ప్రతిజ్ఞ చేయడం (b) అసూయపడడం

(c) శ్రద్ధగా వినడం (d) ఎదురు చూడడం

(iii) తిరుగులేని ఆదేశం అనే అర్థంలో వాడే జాతీయాన్ని గుర్తించండి.

(a) అసాధ్యం (b) మించిపోవు

(c) బ్రహ్మాస్త్రం (d) సుగ్రీవాజ్ఞ

(iv) ఆలవాలము

(a) నిలయం (b) భవనం

(c) రాజ్యం (d) యుద్ధం

(v) అగస్త్యభ్రాత

(a) గొప్ప పేరు కలవాడు (b) మరణం లేనివాడు

(c) పేరు లేనివాడు (d) గొప్పబలం కలవాడు

9. కింది వానిలో **రెండు** సామెతలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) పిండి కొలది రొట్టె

(a) క్రమశిక్షణతో ఉండడం (b) శ్రమకొలది ఫలితం

(c) విలువైన సంపద (d) కావలిసినంత ఆహారం

(ii) గోరు చుట్టుపై రోకటి పోటు

(a) దెబ్బ మీద దెబ్బ (b) అతికోపం ప్రదర్శించడం

(c) పారిపోవడం (d) లాభం మీద లాభం

(iii) కొరివితో తల గోక్కోవడం

(a) కష్టాలు కోరి తెచ్చుకోవడం (b) నష్టాలు కోరి తెచ్చుకోవడం

(c) ధైర్యాన్ని ప్రదర్శించడం (d) ఓడిపోవడం

10. కింది వానిలో **రెండు** పదాలకు సరైన పర్యాయ పదాలను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) వివరము

(a) మస్తకము, శీర్షము (b) బిలం, కలుగు

(c) తలపు, గుర్తు (d) విదానం, చందం

(ii) పయోనిధి

(a) నీరు, సలిలము (b) రవి, భానుడు

(c) కడలి, సాగరం (d) గగనం, నింగి

(iii) రుగ్మత

(a) రోగం, జబ్బు (b) పడతి, వనితి

(c) అక్షి, చక్షువు (d) నీడజము, పతగము

## భాగం – 'డి' (Section – D)

11. కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని మసర్థిస్తూ సమాధానం రాయండి.

(ii) కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.

(iii) మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులు ఏవి ?

12. కింది వానిలో **రెండు** వాక్యాలకు సందర్భ సహిత వ్యాఖ్యలను రాయండి. **2 × 3 = 6**

(i) సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు.

(ii) కిరసనాయిలు పొగ కళ్ళలో పడుతోంది. కళ్ళు జబ్బు చేస్తాయి.

(iii) శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్ల ఆ తర్వాతే – – – ఇదీ మన సమాజ విధానం.

(iv) ఆయన మాట్లాడతాడు అవి మాటలుగావు. జీవితానుభవం నుండి వెలువడిన అక్షర సత్యాలు.

13. కింది వానిలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(i) అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె ? వి
త్తనమే నిల్చునె ? ము న్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన ? మో
జననీ ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

(ii) తనదేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తనదేహాత్మల నెత్తెఱంగున సదాతానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
అనువౌబుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

14 కింది వానిలో **రెండు** వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలను రాయండి. **2 × 3 = 6**

(i) పవనాశనకోటి నాశపరచి గమించెన్

(ii) మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే

(ii) ద్వాఃకవాటంబు దెఱవదు వనిత యొకతె.

(iv) వనితా రత్నంబు లీ భవ్యహైందవ భూజంగము పుణ్యదేవతలు.

15. కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(ii) భిక్ష పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(iii) మాణిక్యవీణ కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

16. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు జవాబులు రాయండి. **2 × 5 = 10**

(i) సీతాన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి.

(ii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(iii) రామరావణ యుద్ధాన్ని వివరించండి.

(iv) రామాయణ ప్రాశస్త్యమును గురించి రాయండి.